# ప్రగతి దిశగా మున్సిపాలిటీలు

- టియూఎఫ్ఐడిసి) చైర్మన్ చల్లా నరసింహారెడ్డి
- టియూఎఫ్ఐడిసి బోర్డు సమావేశం
- పట్టణాభివృద్ధిపై సమీక్ష, భవిష్యత్ కార్యాచరణ రూపకల్పన





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూన్11:** తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టియూఎఫ్ఐడిసి) చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్రంలోని ప్రతి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేలా పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టియూఎఫ్ఐడిసి) బోర్డు సమావేశం మాసబ్ ట్యాంక్‌లోని టియూఎఫ్డిసి అధికారిక కార్యాలయంలో జరిగింది. టియూఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించబడింది.

## సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు

ఈ సమావేశానికి టియూఎఫ్ఐడిసి వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ టి.కె.శ్రీదేవి ఐఎఎస్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాయాంక్ మిట్టల్ ఐఎఎస్ , డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ (డిటీసీపి) దేవేందర్ రెడ్డి, ఇంజనీరింగ్ చీఫ్ భాస్కర్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఫాల్గున్ కుమార్, ఫైనాన్స్ మేనేజర్ సుబ్బారావు,కంపెనీ సెక్రటరీ టి.సుబ్బారావు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమీక్షించిన అంశాలు కీలక నిర్ణయాలు

ఈ బోర్డు సమావేశంలో గత సంవత్సర కాలంలో జరిగిన అభివృద్ధి పనులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.ముఖ్యంగా మున్సిపాలిటీలలో అమృత్ 2.0 పథకం కింద జీ.వో. 51 ద్వారా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వాటికి సంబంధించిన అధికారిక అంచనాలు (ఎస్టిమేట్స్) పెట్టుబడులపై లోతుగా చర్చించారు.రానున్న రోజుల్లో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో అందుబాటు లో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగించుకొని, . మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధికి నిధుల సక్రమ వినియోగం, పనుల నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.